# సీమ వార్త

తెలుగు దినపత్రిక

అనంతపురం జిల్లా/ సత్యసాయి (పుట్టపర్తి) జిల్లా


పేజీలు : 4 శనివారం 21 ఫిబ్రవరి 2026


## పెయ్యాల లక్ష్మీపతి చిత్రపటానికి నివాళులర్పించిన... వైసీపీ రాష్ట్ర నేత



**గోరంట్ల ఫిబ్రవరి 20 సీమ వార్త.**

గోరంట్ల మండలం నార్సింపల్లిలో మాజీ సర్పంచ్ . రామలింగారెడ్డి మరియు మాజీ సర్పంచ్ శివారెడ్డి స్వగృహ్మాను సందర్శించిన వైస్సార్సీపీ స్టేట్ ప్రధాన కార్యదర్శి సతీషరెడ్డి. ఈ సందర్భంగా శుక్రవారం దివంగత డాక్టర్ పెయ్యాలా లక్ష్మీపతి రెడ్డి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళి అర్పించారి కుటుంబ సభ్యులను ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. మీకు ఎల్లవేళలా పార్టీ అండదండలు ఉంటాయని దైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో పెయ్యాల రామలింగారెడ్డి, పెయ్యాల శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు



# కూటమి కులాసాగా లేదు..!!

### మూడు పార్టీల సమన్వయం కరువు...?.... అన్నింటా టీడీపీ ఆధిపత్యం

### స్థానిక సంస్థల ఎన్నికలలో విజయంపై టీడీపీలో ధీమా...!.

### గత ఎన్నికలలో పోయిన పరువు కాపాడుకుంటామని వైకాపా భరోసా...!

### ఎన్నికల వ్యూహాలపై కనీస చర్చలు కరువు.

### ఇరు ప్రధాన పార్టీల్లో క్షేత్రస్థాయిలో స్తబ్దత.

### మార్చిలో నోటిఫికేషన్ ఇచ్చే విషయాన్ని తుచాయిగా ప్రకటించిన ఎన్నికల సంఘం

**( అనంతపురం డెస్క్ --- సీమ వార్త):**

రాజకీయం మొత్తం రాజధాని అమరావతి చుట్టూ..రాష్ట్ర హైకోర్టు చుట్టూ,సుప్రీం కోర్టు చుట్టూ తిరుగుతోంది. క్షేత్రస్థాయిలో ఇరు ప్రధాన రాజకీయ పార్టీల నేతలు, కార్యకర్తలు స్తబ్దుగా ఉన్నారు.జనవరి నెలలో రాష్ట్ర ఎన్నికల సంఘం స్థానిక సంస్థల ఎన్నికలు త్వరలో నిర్గహించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని బహుశా మార్చిలో ఎన్నికలు జరిగే అవకాశాలను పరిశీలిస్తున్నామని ప్రకటించిన సంగతి విదితమే. ఈ క్రమంలో రాజకీయ పార్టీలు ఉత్సాహంగా భవిష్యత్ ప్రణాళికలు రచించడం సహజం. అదే విధంగా గ్రామీణ ప్రాంతాలలో రాజకీయం వేడెక్కడం మనకు తెలిసిందే. కాగా ప్రస్తుత పరిస్థితి అందుకు భిన్నంగా ఉంది. ఏ ఒక్కరు స్థానిక సంస్థల ఎన్నికలపై చర్చించడం లేదు. అసలు ఎంపీటీసీ ఎన్నికలు ఉన్నాయా లేదా అనేంత ప్రశాంత వాతావరణం నెలకొంది.ఇదిలా ఉండగా ఎన్నికలు ఎపుడు జరిగినా ఉమ్మడి అనంతపూర్ జిల్లాలో అన్ని ఎంపీటీసీ స్థానాలతో పాటు అనంతపురం ,సత్యసాయి జిల్లా పరిషత్ స్థానాలు తమదే అనే భరోసా టీడీపీ నాయకులు, శ్రేణుల్లో ఉంది. కాగా ప్రభుత్వ..వ్యతిరేకత తమకు కలసివస్తుందనే నమ్మకం

- మిగతా3లో





# సత్యన్నకు శాసన సభాధ్యక్షుని ప్రశంస

### .....ప్రశ్నోత్తరాల కోసం బాగా హోంవర్క్ చేశారని వ్యాఖ్య

### ....ఆసుపత్రుల అభివృద్ధి, సేవలపై సభలో సమగ్ర సమాధానమిచ్చిన మంత్రి



**ధర్మవరం ఫిబ్రవరి 20 సీమ వార్త.**

శాసన సభలో ప్రశ్నోత్తరాల సమయంలో సభ్యులడిగిన ప్రశ్నలకు సమాధానాలిచ్చిన వైద్యారోగ్య శాఖా మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్‌ను సభాధ్యక్ష స్థానంలో ఉన్న శ్రీ రఘురామకృష్ణంరాజు ప్రశంసించారు. సభ్యులకు సమాధాలిచ్చేందుకు మంత్రి హోంవర్క్ బాగా చేశారని సభ ఉపాధ్యక్షులు వ్యాఖ్యానించారు. అనంతపురంలోని సర్వజనాసుపత్రి అభివృద్ధి, ఆ ప్రాంత ప్రజల అవసరాల మేరకు వైద్య సేవలు ఈ ఆసుపత్రి ద్వారా అందుతున్నాయా అని అనంతపురం అర్బన్ శానస సభ్యులు శ్రీ దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ ప్రధాన ప్రశ్నను సంధించారు. ఆయనతో పాటు అనంతపురం రూరల్ శాసన సభ్యురాలు శ్రీమతి పల్లె సింధూరారెడ్డి పలు అనుబంధ ప్రశ్నలను లేవనెత్తగా మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ పూర్తి వివరాలతో కూడిన సమాధానమిచ్చి సభాధ్యక్షుని మన్నన పొందారు.

**మంత్రి జవాబు**

అనంతపురం సర్వజనాసుపత్రిలో 560 పడకలు మాత్రమే మంజూరు కాగా ప్రస్తుతం మొత్తం 1348 పడకలతో విస్తృతమైన సేవలు ప్రజలకు అందుతున్నాయని, ఇందులో 1205 సాధారణ పడకలుండగా మరో 143 ఐసియు పడకలున్నాయని మంత్రి వివరించారు. ఈ విధంగా భారీ పడకల సంఖ్యతో ప్రజలకు సేవలందించేందుకు అవసరమైన అన్ని రకాల సదుపాయాలున్నాయని ఆయన

- మిగతా3లో

# రైతుల బుక్కులపై... నీ ఫోటో ఏంటి జగన్..!!

### ....రైతుల పాసుపుస్తకాలపై నీ ఫోటో ఎలా వేసుకుంటావ్ జగన్ రెడ్డి

### .....రైతుల్ని భయాందోళనకు గురి చేసి, ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేశారు

### .....అసెంబ్లీ వేదికగా వైసీపీ నిర్వాకాన్ని నిలదీసిన ఎమ్మెల్యే పరిటాల సునీత.

### ....అసెంబ్లీలో మరోసారి ప్రజా సమస్యలపై వాణి వినిపించిన సునీత

### ....విద్యుత్ సబ్ స్టేషన్లు, ట్రాన్స్ ఫార్మర్లు, మెటిరీయల్ ఇవ్వాలని విజ్ఞప్తి

**పుట్టపర్తి డెస్క్ ఫిబ్రవరి 20 సీమ వార్త.**

గత ఐదేళ్ల వైసీపీ పాలనలో రైతులకు సంబంధించిన పాసుపుస్తకాలపై తన ఫోటోలు వేసుకోవడమే కాకుండా రీసర్వే పేరుతో ఆందోళన సృష్టించారని.. రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అసెంబ్లీ వేదికగా వైసీపీ నిర్వాకాన్ని ప్రశ్నించారు. శుక్రవారం జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో ఆమె మరోసారి ప్రజా సమస్యలపై తన వాణి వినిపించారు. వైసీపీ పాలనలో విద్యుత్ రంగ వ్యవస్థను అస్తవ్యస్తంగా మార్చారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు పాలనలో మిగులు విద్యుత్తుతో పాటు విద్యుత్ ఛార్జీలు కూడా తగ్గించారన్నారు. ఈ బడ్జెట్లో సుమారు 14వేల కోట్ల కేటాయించారన్నారు. రాప్తాడు

- మిగతా3లో



# విద్యార్థి దసలోనే చేతి వృత్తి నేర్చుకోవాలి...

- పూర్వ విద్యార్థి రాధాకృష్ణ,
- పీ.ఈ.టీ మొహిద్దీన్...
- నాల్గు కుట్టుమిషన్లు పంపిణీ...

**రొద్దం ఫిబ్రవరి 20(సీమవార్త)**

ప్రతి విద్యార్థి విద్యతో పాటు చేతివృత్తులు నేర్చుకోవడములో ఒక అడుగు ముందుకు వేయాలని వాటి నుండి భవిష్యత్తులో ఎంతో ఉపయోగ పడుతుంది అని పూర్వ విద్యార్థి రాధాకృష్ణ శెట్టి, మరియు పీ. ఈ. టీ. ఉపాధ్యాయుడు మొహిద్దీన్ తెలిపారు. ఈ సందర్భంగా మండలములోని పెద్దమంతురు జిల్లా పరిషత్ హై స్కూల్ లో పనిచేస్తున్న పీ. ఈ. టీ. టీచర్ మొహిద్దీన్ ఒక్క కుట్టుమిషన్,, మరియు పూర్వ విద్యార్థి రాదాకృష్ణ రెండు కుట్టు మిషన్లు అలాగే విద్యార్థులు స్కూల్ లో పొదుపు చేసుకొన్నా పొదుపు డబ్బులు తో మరొక కుట్టు మిషన్ ను శుక్రవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం కు ముఖ్య అతిథులుగా మండల టీడీపీ కన్వీనర్ యమ్. నరహరి హాజరయ్యారు. అందులో భాగంగా పూర్వ విద్యార్థి రాధాకృష్ణ ను ప్రధానోపాధ్యాయులు ముజుఫర్ హుస్సేన్, మరియు కన్వీనర్ యమ్. నరహరి పూల దండలు,



సాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు ముజుఫర్ హుస్సేన్,మరియు నరహరి మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణ తో పాటు క్రీడలు, వ్యాయామము, తో పాటు ఈ కుట్టుశిక్షణ కూడా ఎంతో ఉపయోగ పడుతుంది అని వారు తెలిపారు. భవిషత్తులో ఈ శిక్షణ విద్య మధ్యలో ఆపేసిన,అలాగే ఉన్నత చదువులకు తల్లితండ్రులు పై బరువు లేకుండా రోజు కొంత మొత్తము సంపాధించుకొని కూడా పై చదువులు చదువు కోవడానికి కొంతమందికి ఎంతో ఉపయోగ పడుతుంది అని వారు తెలిపారు. అదేవిధంగా మీరు కూడా ఉన్నత స్థాయికి వెళ్లిన తరువాత మేము



ఇక్కడ లేకున్నా పాఠశాల ను అభివృద్ధి చేయడములో మీ వంతు సహాయ పడాలని ఎంతో మంది విద్యార్థులు సామాన్య కుటుంబాల నుండి వస్తుంటారు కాబట్టి వారికి ఎంతో సహాయ పడతారని మేము ఆశిస్తున్నానుము అని ప్రధానోపాధ్యాయులు ముజుఫర్ హుస్సేన్, మరియు కన్వీనర్ నరహరి విద్యార్థులకు వివరించారు. అదేవిధంగా కుట్టుమిషన్లు శిక్షణ కోసం ఒక రూమును కూడా ప్రారంభించారు. ఈ కార్యములో స్కూల్ కమిటీ చైర్మన్ రాము, మాలమహానాడు జిల్లా అధ్యక్షులు పీ యమ్. శంకర, డీలర్ గోపీ మరియు ఉపాధ్యాయ సిబ్బంది, మరియు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పుట్టపర్తిలో ఘనంగా మొదలైన చెన్నకేశవ ,పోతలయ్య, బంగారు లింగమయ్య స్వాముల ఉత్సవాలు







- దారపునేని చంద్రశేఖర్ ఇంటి నుంచి స్వాముల వెండి కవచాలు ఊరేగింపు
- ఉరుము వాయిద్యాలతో నృత్యం చేసిన కళాకారులు

**జిల్లా బ్యూరో పుట్టపర్తి ఫిబ్రవరి20 (సీమవార్త) :-** పుట్టపర్తి మున్సిపాలిటీ పరిధిలోనీ పెద్ద కమ్మవారిపల్లి చింత తోపులో వెలసిన చెన్నకేశవ, పోతులప్ప,బంగారు లింగమయ్య స్వాముల ఉత్సవాలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ నేపథ్యంలో పూర్వం నుంచి ఆనవాయితీగా వస్తున్న సాంప్రదాయాన్ని కొనసాగిస్తూ శుక్రవారం పెద్దకమ్మవారి పల్లి గ్రామానికి చెందిన ధారపునేని చంద్రశేఖర్ ఇంటి నుంచి ఉరుము, డప్పు,వాయిద్యాలతో శ్రీ చెన్నకేశవ స్వామి వారి వెండి కవచాలు ఊరేగింపుగా తీసుకెళ్లారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం స్వామివారి ఉత్సవాలు మూడు రోజులు జరుగుతాయని తెలిపారు. అదేవిధంగా ఈరోజు పుట్టపర్తి పురవీధుల్లో యలువగంప మహోత్సవం ఉంటుందని, రెండవ రోజు దాసంగాల మడుగుఉత్సవం, అనంతరం రాత్రికి గొప్ప ఉచిత పౌరాణిక నాటక ప్రదర్శన కూడా ఉంటుందని పేర్కొన్నారు. అలాగే ఆదివారం రోజు స్వాములవారికి జ్యోతులు, బోనాలు సమర్పించి సాయంత్రానికి ఈ పరుష మహోత్సవాలు ముగుస్తాయని తెలిపారు.

## మండల తహసీల్దార్ కార్యాలయం నందు ప్రజా గ్రీవెన్స్ డే



**ఆమడగూరు ఫిబ్రవరి 20 సీమ వార్త :** శ్రీ సత్య సాయి జిల్లా ఆమడగూరు మండలంలో తాసిల్దార్ ఆఫీస్ ఎదుట ప్రజా గ్రీవెన్స్ డే పుట్టపర్తి డివిజన్ ఆఫీసర్ పి సువర్ణ ఆధ్వర్యంలో ప్రజల సమస్యల పైన ప్రజా గ్రీవెన్స్ డే జరపడం జరిగింది ఈ ప్రజా గ్రీవెన్స్ డే లో రెవిన్యూ సమస్యల పైన పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొని ఆర్ఓఆర్ అనగా ఒకరి పేరు మీద ఉన్న భూమిని మరొకరు ఆన్లైన్ చేసుకోవడం పైన దరఖాస్తులు 19 దరఖాస్తులు రావడం జరిగింది . వీటన్నిటి పరిశీలించి ఆర్డీవో సువర్ణ మాట్లాడుతూ మండల వ్యాప్తంగా ఉన్న రెవెన్యూ డివిజన్ గ్రామాల్లో ఈ సమస్య చాలా ఉన్నదని గుర్తించాము ఈ సమస్య పైన మా రెవిన్యూ డిపార్ట్మెంట్ చర్య తీసుకొని మీకు తగు న్యాయం చేస్తామని మేడం చెప్పారు. అదేవిధంగా తాసిల్దార్ మాట్లాడుతూ ఆర్ హెచ్ పి జి ఆర్సి నకలు తీసుకొని తాసిల్దార్ గారి ఆఫీస్ లో సమర్పిస్తే వీటి సమస్యను వెంటనే పరిష్కరించే మార్గంగా పనిచేస్తామని తాసిల్దార్ రామ్నాథ్ రెడ్డి తెలియజేశారు. అదేవిధంగా హౌసింగ్ సమస్యల పైన వాటర్ సమస్యల పైన ఎన్నార్జీ సమస్యల పైన వెలుగు సమస్యల పైన దరఖాస్తులు తీసుకోవడం జరిగింది వీటిని వెంటనే పరిష్కరిస్తామని తాసిల్దార్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అన్ని డిపార్ట్మెంట్ అధికారులు ఎంపీడీవో మల్లికార్జున రెడ్డి, ఈఓర్ డి రాజశేఖర్, మద్దిలేటిఏపీవో,ఐసిడిఎస్ సూపర్వైజర్ గంగాదేవి, భారతి హౌసింగ్ ఏ ఈ,ఏవో వెంకటరమణాచారి,మండల ప్రజలు పాల్గొన్నారు.

## గుండెపోటుతో టిడిపి సీనియర్ నాయకులు మృతి



**ఆమడగూరు ఫిబ్రవరి 20 సీమవర్త :** శ్రీ సత్య సాయి జిల్లా ఆమడగూరు మండలపరిధిలోని చీకరేవుల పల్లి పంచాయతీ గెంగి రెడ్డి పల్లి గ్రామ నివాసి అయిన టిడిపి పార్టీ సీనియర్ నాయకులు పల్లపు వెంకటరమణ వయసు 58 సంవత్సరములు మాజీ ఎంపీపీ రామచంద్ర స్వయాన అన్న శుక్రవారం నాడు ఉదయం 7 గంటల సమయంలో గుండెపోటుతో మరణించినట్లు బంధువులు తెలిపారు. మృతునికి నలుగురు కుమార్తెలు మృతుడు వెంకటరమణ తమకు ఓటు హక్కు వచ్చినప్పటి నుండి తెలుగుదేశం పార్టీకి తప్ప మరి ఏ ఇతర పార్టీలోకి వెళ్లలేదని రఘునాథరెడ్డి అన్న వారి కుటుంబం సభ్యులు అంటే ఎంతో అభిమానం అని అలాంటి పార్టీ సీనియర్ నాయకులు మరణించడంతో పార్టీకి తమ కుటుంబానికి తీరనిలోటు అని ప్రజలు గ్రామస్తులు కన్నీరు మునిరయ్యారు.

## శ్రీ లక్ష్మీ నరసింహస్వామి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో పరిటాల శ్రీరామ్

- స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన శ్రీరామ్



**ధర్మవరం రూరల్ ఫిబ్రవరి 20 (సీమవార్త):-** ధర్మవరం మండలం మల్లాకాలువ గ్రామంలో జరిగిన శ్రీ లక్ష్మీ నరసింహస్వామి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో ధర్మవరం టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ పాల్గొన్నారు. గ్రామస్థుల



ఆహ్వానం మేరకు శుక్రవారం జరిగిన విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ముందుగా గ్రామానికి వచ్చిన శ్రీరామ్ కు గ్రామస్థులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన విగ్రహ ప్రతిష్టాపన సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు శ్రీరామ్ కు ప్రత్యేకంగా ఆశీర్వచనాలు అందజేశారు. ఈ సందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ గ్రామంలో శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయ నిర్మాణంతో ఒక ఆధ్యాత్మిక వాతావరణం కనిపిస్తోందన్నారు. గ్రామస్థులంతా ఐక్యంగా ఆలయం నిర్మిస్తున్నారని, ఇది మంచి పరిణామమన్నారు. గ్రామాల్లో ఉత్సవాలు, జాతరలు అందరి ఐక్యతకు చిహ్నంగా ఉంటాయన్నారు. ఆ స్వామి వారి ఆశీస్సులు ఈప్రాంత ప్రజలపై ఉండాలని మరియు పాడిపంటలతో రైతులంతా సంతోషంగా ఉండాలని శ్రీరామ్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు స్థానిక గ్రామ పెద్దలు మరియు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బాలకృష్ణను కలిసిన అంబులెన్స్ రమేష్.



**పుట్టపర్తి పిబ్రవరి 20 సీమ వార్త.:** తెలుగుదేశం పార్టీ కార్యాలయ కార్యదర్శిగా అంబులెన్స్ రమేష్ నూతనంగా ఎంపికైన సందర్భంగా హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణని శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు పూల బొకేను అందజేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా అంబులెన్స్ రమేష్ మాట్లాడుతూ తను కార్యాలయ కార్యదర్శిగా ఎంపికైన సందర్భంగా తొలిసారి హిందూపురం ఎమ్మెల్యే రావడంతో ఆయన కలిసి ఆశీస్సులు పొందానని , ఎమ్మెల్యే నూతన గృహం నిర్మాణానికి భూమి పూజ శుక్రవారం నిర్వహించారని ఈ కార్యక్రమానికి హాజరైనందుకు నాకుఎంతో సంతోషిస్తున్నానో తెలిపారు . అంతేకాక శ్రీ సత్యసాయి మహా సమాధి దర్శనార్థం పుట్టపర్తికి రావాలని ఎమ్మెల్యే బాలకృష్ణను ఆహ్వానించినట్లు ఆయనను తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా ఎంపికైనందుకు బాలకృష్ణను అభినందించినట్లు తెలిపారు.

### కాపునాడు అసెంబ్లీ అధ్యక్షునిగా...
## చుండూరు నరేంద్ర రాయల్.

.... నియమించిన జిల్లా అధ్యక్షులు ఇటికింటి మహేష్.



**గోరంట్ల ఫిబ్రవరి 20 సీమ వార్త.:** మండలంలోని కమ్మవారిపల్లి పంచాయతీ పరిధిలోని చుండూరు వాండ్లపల్లి గ్రామానికి చెందిన చుండూరు నరేంద్ర రాయల్ ను కాపునాడు పెనుగొండ నియోజకవర్గ అధ్యక్షులుగా నియమించినట్లు జిల్లా అధ్యక్షులు ఇటికింటి మహేష్ నియామక పత్రాన్ని అందజేసినట్లు తెలిపారు. రాబోవు రోజుల్లో సొంత సామాజిక వర్గా అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని నియోజకవర్గంలోని అన్ని మండలాలలో నూతన కమిటీలు ఏర్పాటు చేస్తానని నూతన నియోజకవర్గ అధ్యక్షులు నరేంద్ర తెలిపారు. తన నియామకానికి సహకరించిన కాపునాడు రాష్ట్ర అధ్యక్షులు మరియు జిల్లా అధ్యక్షులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## రిటైల్ సబ్జెక్టు పై విద్యార్థులకు అవగాహన.

.... గోరంట్లలో....ఇండస్ట్రియల్ విజిట్ చేసిన బూదిలి విద్యార్థులు.




**గోరంట్ల ఫిబ్రవరి 20 సీమ వార్త:** ఇండస్ట్రియల్ విజిట్లో భాగంగా రిటైల్ వ్యాపారాలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని బూదిలి హై స్కూల్ కు చెందిన తొమ్మిదవ తరగతి మరియు 10వ తరగతి విద్యార్థులకు శుక్రవారం ఒకేషనల్ ట్రైనర్ ప్రమీల యమునా ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలను నిర్వహించారు. ఇందులో భాగంగా గోరంట్ల పట్టణంలోని సాయి సూపర్ మార్ట్ లో విద్యార్థులకు అవగాహన కార్యక్రమాల్లో భాగంగా వస్తువుల ఎంఆర్పి, జీఎస్టీ తోపాటు రిటైల్ వ్యాపారం లో భాగంగా కస్టమర్లతో ఎలా వ్యవహరించాలి అనే విషయాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో హై స్కూల్ హెచ్ఎం శ్రీనివాస్ రెడ్డి, ఒకేషనల్ ట్రైనర్ ప్రమీల, యమునా, కృష్ణ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## ఎన్. పి. కుంట కేజీబీవీ లో విద్యార్థులు సరస్వతి పూజా కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.......



**నంబులపూలకుంట: ఫిబ్రవరి 20 (సీమ వార్త):** ఇంటర్ మొదటి సంవత్సరం, రెండో సంవత్సరం విద్యార్థినిలకు సోమవారం నుంచి, మార్చి 16 నుంచి జరగనున్న పది పబ్లిక్ పరీక్షల్లో బాలికలు అధైర్య పడకుండా ధైర్యంగా పరీక్షలు రాసి మంచి ఫలితాలు సాధిస్తారని ఆశిస్తూ కస్తూరిబా పాఠశాల ప్రిన్సిపల్ రిహానా శుక్రవారం పాఠశాలలో 10 విద్యార్థినిలకు సరస్వతి పూజా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమానికి విద్యార్థినీలు మంచి దుస్తులు వేసి చక్కగా ముస్తాబయ్యారు. ఇంటర్ మొదటి సంవత్సరం రెండవ సంవత్సరం విద్యార్థినిలకు హాల్ టికెట్లు ప్రిన్సిపల్ పంపిణీ చేశారు.



ఈ సందర్భంగా పాఠశాలలో ఇంటర్ ,పది విద్యార్థినిలు సరస్వతి దేవి చిత్రపటాన్ని పూలతో చక్కగా అలంకరించి బాలికలు పూజలు చేశారు. చదువుల తల్లి పబ్లిక్ పరీక్షల్లో కష్టంగా కాకుండా ఇష్టంగా చదువు తున్నం మంచి ఫలితాలు వచ్చేలా ఆశీర్వదించాలటు సరస్వతి దేవిని వేడుకున్నారు. అనంతరం పాఠశాలలో ఇంటర్, 10 విద్యార్థులచే సాంస్కృతి కార్యక్రమాలు అదరగొట్టారు. దీంతో ఉపాధ్యాయునీలు తల్లిదండ్రులు, తోటి బాలికలు తిలకించి సంతోషం వ్యక్తం చేశారు.

## వైద్యుడు సిహెచ్ఓ గొడవ పై విచారణ జరిపిన డిప్యూటీ డిఎంహెచ్వో నాగేంద్ర నాయక్......



**నంబులపూలకుంట: ఫిబ్రవరి 20 (సీమ వార్త):** ఎన్ పి కుంట ఆరోగ్య కేంద్రంలో వైద్య అధికారి ఆనంద వర్ధన్, సిహెచ్ఓ, నాగలక్ష్మి వారి మధ్య మూడు రోజుల కిందట జరిగిన గొడవపై ఉన్నతాధికారులు పూర్తిస్థాయిలో విచారణ చేసి నివేదిక అందజేయాలని జిల్లా స్థాయి అధికారులు ఆదేశించినట్లు డిప్యూటీ డి ఎం హెచ్ ఓ నాగేంద్ర నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా డిప్యూటీ డిఎంహెచ్వో శుక్రవారం ఎన్.పి కుంట ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి వైద్య అధికారి, సి హెచ్ ఓ ఇరువురు మధ్య జరిగిన గొడవపైన ఆరోగ్య కేంద్రంలో ఉన్న సిబ్బందితో ఆరా తీశారు. ఆరోగ్య కేంద్రంలో జరిగిన గొడవపైన చర్యలు తీసుకోనేలా జిల్లా స్థాయి అధికారులకు నివేదిక అందజేస్తానని డిప్యూటీ డిఎంహెచ్వో తెలిపారు. దీంతోపాటు ఆరోగ్య కేంద్రంలో పనిచేసినటువంటి సిబ్బంది కూడా విధుల్లో నిర్లక్ష్యం చేస్తూ సమయపాలన పాటించలేదని తమ దృష్టికి వచ్చిందన్నారు. ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో డిప్యూటీ డీఎంహెచ్వో సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ విధి నిర్వహణలో పనితీరు సక్రమంగా పాటించిన వారి పైన కచ్చితంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. విధులకు డుమ్మా కొట్టే వారి పైన ప్రత్యేక దృష్టి పెట్టి వారి పైన కఠిన చర్యలు తీసుకుంటామని వివరించారు. ఈ విచారణలో డాక్టర్ ఉమామహేశ్వర్ మారుతి సబ్ యూనిట్ అధికారి మహబూబ్ బాషా. తదితరులు పాల్గొన్నారు.



## పలు శుభ కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి



**మడకశిర ఫిబ్రవరి 20 సీమ వార్త** :నియోజకవర్గ పరిధిలోని వివిధ కార్యక్రమాల్లో మాజీ ఎమ్మెల్సీ టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి పాల్గొన్నారు. నియోజకవర్గ పరిధిలోని గుడిబండ మండలం పిసి గిరి గ్రామానికి చెందిన వ్యాపారవేత జయరాం రెడ్డి కూతురు వివాహం బెంగళూరు పూర్ణిమ ఫంక్షన్ హాల్ జరిగిన వివాహ వేడుకలో పాల్గొని ,అనంతరం తుమకూర్ బండి మన కళ్యాణ మండపంలో దీన్నేహాట్టి శ్రీనివాస్ అన్న కూతురు వివాహ వేడుకలో పాల్గొని, అనంతరం సిరా పట్టణం నందు అమ్మజమ్మ కళ్యాణ మండపం లో జరిగిన కేకే పాళ్యం ఉగ్రప్ప కొడుకు వివాహ వేడుకలో పాల్గొని, అనంతరం రోళ్ల లక్ష్మి ప్యాలస్ నందు జరిగిన వివాహ వేడుకలో పాల్గొని నవ వదు వరులను ఆశీర్వదించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కుంచిటిగ ఒక్కలిగ కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ సింగల్ విండో అధ్యక్షులు కన్వీనర్లు, జడ్పిటిసి సభ్యులు నాయకులు పాల్గొన్నారు.

## విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొన్న కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి





**ధర్మవరం రూరల్ ఫిబ్రవరి 20 (సీమవార్త):-** ధర్మవరం మండలం మల్లాకాలువ గ్రామంలో జరిగిన శ్రీ లక్ష్మీ నరసింహస్వామి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో ధర్మవరం మాజీ శాసనసభ్యుల కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి పాల్గొన్నారు. గ్రామస్థుల ఆహ్వానం మేరకు శుక్రవారం జరిగిన విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమానికి విచ్చేసి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. తదుపరి గ్రామస్తులతో కాసేపు ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులు, కార్యకర్తలు ,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## పెండింగ్ డిఏ లు చెల్లించాలి.

**:-స్కూల్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కాడిశెట్టి శ్రీనివాసులు డిమాండ్.**



**పెనుకొండ ఫిబ్రవరి 20:** జులై 2024 నుండి పెండింగ్ లో వున్న మూడు డిఏ లను వెంటనే ప్రకటించాలని స్కూల్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కాడిశెట్టి శ్రీనివాసులు శుక్రవారం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. డిసెంబర్ 2025 నాటికి ప్రభుత్వ ఉద్యోగ,ఉపాధ్యాయులకు సంబంధించి జులై 2024,జనవరి 2025, జులై 2025 లో ఇవ్వాల్సిన మూడు డీఏలు పెండింగ్లో ఉన్నాయన్నారు.అదనంగా జనవరి 2026 నుండి మరో డిఏ రావాల్సి ఉందన్నారు.నాలుగు డిఏ లు పెండింగ్ ఉండటం వలన ఉద్యోగ,ఉపాధ్యాయ వర్గాలకు తీవ్రమైన ఆర్థిక నష్టం కలుగుతొందని, ప్రస్తుతం పెరుగుతున్న ద్రవ్యోల్బణం, జీవన వ్యయాల దృష్ట్యా డీఏలు సమయానికి ప్రకటించకపోవడం ఉద్యోగుల ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతీస్తోందన్నారు. డీఏ అనేది ఉద్యోగుల హక్కు. ఇది ప్రభుత్వం ఇచ్చే ఉపకారం కాదన్నారు.పెండింగ్లో ఉన్న మూడు డిఏ లను తక్షణమే ప్రకటించి జనవరి 1 డిఏ ను కూడా వెంటనే అమలు చేయాలని డిమాండు చేశారు. భవిష్యత్తులో డిఏలను సమయానికి ప్రకటించే విధంగా స్పష్టమైన కార్యాచరణ ప్రణాళిక ప్రకటించాలని ప్రభుత్వాన్ని కోరారు. పన్నెండవ పిఆర్సీ కమిషన్ నియమించి మధ్యంతర భృతి చెల్లించాలని డిమాండ్ చేశారు.ఉపాధ్యాయుల ఆర్థిక పరమైన న్యాయమైన డిమాండ్ల విషయంలో ప్రభుత్వం సానుకూలంగా స్పందించకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపట్టాల్సి ఉంటుందని ప్రభూత్వాన్ని హెచ్చరించారు.

## ఫీజు రియంబర్స్మెంట్స్ బకాయి విడుదల పోస్టర్లను ఆవిష్కరించిన తెదేపా నాయకులు.



**ధర్మవరం ఫిబ్రవరి 20, సీమ వార్త :** గత వైసీపీ ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో పెద్ద ఎత్తున పేరుకుపోయిన ఫీజురీఎంబర్స్మెంట్ బకాయిలను ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 20 నెలల కాలంలోనే 2986 కోట్ల రూపాయలను విడుదల చేయడం హర్షనీయమని టిడిపి నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గత ప్రభుత్వ హయాంలో కాలేజ్ యాజమాన్యానికి ఫీజు రియంబర్స్మెంట్ నిధులు విడుదల చేసేవారని ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పారదర్శకంగా ఫీజు రియంబర్స్మెంట్ నిధుల విడుదల చేయడం జరిగిందన్నారు. అనంతరం గత 20 నెలల ఎన్డీఏ ప్రభుత్వ పరిపాలనలో ఫీజు రీయంబర్స్మెంట్ బకాయిల విడుదల పోస్టర్లను టిడిపి కార్యాలయంలో విడుదల చేశారు. రాష్ట్రంలో గత వైసీపీ ప్రభుత్వ హయాంలో విద్యార్థుల హక్కులను కాల రాసిందని నారా లోకేష్ విద్యాశాఖ బాధ్యతలు చేపట్టినప్పటి నుండి విద్యా వ్యవస్థను సమూలంగా మార్పులు చేయడం జరిగిందని తెలిపారు. ఫీజు రియంబర్స్మెంట్ నిధుల విడుదలకు సహకరించిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు, రాష్ట్ర విద్య ఐటీ శాఖ మాత్యులు నారాలోకేష్ కు తెలుగుదేశంపార్టీ నాయకులు విద్యార్థులు తరపున కృతజ్ఞతలు తెలియజేశారు.

# గుత్తి రైల్వే పోలీసులకు చుక్కలు చూపించిన చైన్స్ స్నాచర్.




**గుత్తి సీమ వార్త. ఫిబ్రవరి 20.** గుంతకల్ రైల్వే డివిజన్ పరిధిలోని గుత్తి రైల్వే పోలీసులకు గురువారం రాత్రి ఓ చైన్స్ స్నాచర్ చుక్కలు చూపించాడు. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి గురువారం రాత్రి బెంగళూరు నుండి కాచిగూడ కు వెళుతున్న ట్రైన్ నెంబర్ 12786 ఎక్స్ప్రెస్ రైలులో అనంతపురం పట్టణానికి చెందిన అరుణ అనే మహిళ కాచిగూడ కు వెళ్లడానికి బయలుదేరింది. ఈ సందర్భంగా ఆమె రైలు భోగిలోని కిటికీ వద్ద కూర్చొని ఉంది. అది గమనించిన చైన్స్ స్నాచర్ అనంతపురం నుండి ఆమెను గమనిస్తూ వస్తూనే ఉన్నాడు. రైలు గుత్తి రైల్వే స్టేషన్ రెండో నెంబర్ ప్లాట్ ఫామ్ లో నిలబడగానే ఆ యువకుడు రైలు దిగుతున్నట్లు నటించి కిటికీ వద్ద కు వెళ్లి కిటికీలో నుండి అరుణ మెడలోని ఖరీదైన బంగారు నగలను లాక్కున్నాడు. అది గమనించిన ఆమె గట్టిగా కేకలు వేయడంతో అక్కడే ఉన్న కొందరు ఆ యువకుడ్ని పట్టుకోవడానికి ప్రయత్నించారు. యువకుడు బలవంతంగా చైన్ లాగడంతో ఆమే మెడలోని బంగారు చైన్ తెగిపోయి కొంత భాగం యువకుడు చేతిలోకి మరికొంత అక్కడే పడిపోయింది. ఆమె కేకలను గమనించిన స్థానికులు అక్కడే విధి నిర్వహణలో ఉన్న జి ఆర్ పి పోలీసులు మరియు ఆర్పిఎఫ్ పోలీసులు అతని పట్టుకోవడానికి ప్రయత్నించారు. అయితే ఆ యువకుడు అత్యంత వేగంగా అక్కడి నుండి పరుగులు తీసి రైల్వే ప్లాట్ఫారం ఉండే తప్పించుకొని ఆర్ వో హెచ్ డి ఏరియా నుండి గుత్తి రైల్వే స్టేషన్ పరిసర ప్రాంతాల్లో పోలీసులకు చిక్కకుండా తప్పించుకున్నాడు. అతని పట్టుకోవడానికి గురువారం రాత్రి పెద్ద సంఖ్యలో ఆర్పిఎఫ్ పోలీసులు మరియు జిఆర్పి పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. పోలీసులు రాకను గమనించిన అ యువకుడు పట్టుబడతానన్న భయంతో పోలీసులపై తిరగబడి కంకర రాళ్లతో దాడికి పాల్పడ్డాడు. దీంతో పోలీసులకు చైన్ స్నాచర్ దొరికినట్లు దొరికి తప్పించుకున్నట్లయి తెలిసింది. గురువారం రాత్రి 11 గంటలకు చోరీ జరగగా చోరీకి పాల్పడ్డ యువకుని పట్టుకోవడానికి పోలీసులు విఫలయత్నం చేశారు రైల్వే స్టేషన్ సమీపంలోని చెట్నిపల్లి గ్రామంలోనూ ఆ యువకుడు హల్ చల్ చేసినట్లు తెలుస్తోంది. గ్రామ శివారులోని ఓ ఇంటి వద్ద తచ్చాడుతుండగా మహిళ పెద్ద ఎత్తున కేకలు వేయడంతో అక్కడి నుండి పరుగులు పెడుతూ ఆ యువకుడు గ్రామ సమీపంలోనే రామాలయం వీధి వద్దకు వెళ్లినట్లు తెలుస్తుంది అక్కడ కొందరు మహిళలు గట్టిగా కేకలు వేయటంతో అక్కడి నుండి ఆ యువకుడు తప్పించుకొని పారిపోయాడు. ఎట్టకేలకు బెంగళూరు నుండి కాచిగూడ కి వెళ్తున్న ఎక్స్ప్రెస్ రైల్లో చోరీ కావడం పెద్ద ఎత్తున దూమారశీ లేపింది. ప్రత్యేకించి అర్ధరాత్రి నుండి తెల్లవారుజామున ఆరు గంటల వరకు చైన్ స్నాచర్ పోలీసులను ముప్పు తిప్పలు పెట్టినట్లు తెలుస్తోంది. ఏదేమైనప్పటికి బాధితురాలు అరుణ తను పోగొట్టుకున్న బంగారు నగలు చోరీపై కర్నూల్ జి ఆర్ పి పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిసింది.

# ఘనంగా శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవాలయం ప్రారంభోత్సవం

**- గ్రామ దేవాలయాల అభివృద్ధితో ఆధ్యాత్మిక చైతన్యం, సామాజిక ఐక్యత బలపడుతుంది హరీష్ బాబు**





**ధర్మవరం రూరల్ ఫిబ్రవరి 20 (సీమవార్త):** ధర్మవరం రూరల్ మండలం, మల్లాకాలువ గ్రామంలో శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి దేవాలయ ప్రారంభోత్సవ కార్యక్రమం శుక్రవారం ఘనంగా నిర్వహించబడింది. గ్రామస్తుల ఆహ్వానం మేరకు, ధర్మవరం ఎమ్మెల్యే మరియు రాష్ట్ర వైద్య-ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ తరపున ధర్మవరం నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. దేవాలయ ప్రారంభోత్సవం సందర్భంగా హరీష్ బాబు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, గ్రామ ప్రజల ఐశ్వర్యం, సుఖశాంతులు మరియు గ్రామ సమగ్రాభివృద్ధి కోసం ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా వేద పండితులు వేదమంత్రాల మధ్య తీర్థప్రసాదాలు అందజేసి, ఆశీర్వచనాలు పలికారు. భక్తి, ఆధ్యాత్మిక వాతావరణంలో జరిగిన ఈ కార్యక్రమం గ్రామస్తులందరినీ ఉత్సాహపరిచింది. ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ, గ్రామ దేవాలయాల అభివృద్ధి ద్వారా ప్రజల్లో ఆధ్యాత్మిక చైతన్యం పెంపొందడంతో పాటు సామాజిక ఐక్యత మరింత బలపడుతుందని తెలిపారు. గ్రామాభివృద్ధి, ప్రజల సంక్షేమం మరియు ఆధ్యాత్మిక పరిరక్షణకు మంత్రి సత్య కుమార్ యాదవ్ ఎల్లప్పుడూ కట్టుబడి ఉన్నారని హరీష్ బాబు పేర్కొన్నారు. గ్రామ ప్రజలు, భక్తులు, స్థానిక ప్రముఖులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. దేవాలయ ప్రారంభోత్సవం సందర్భంగా గ్రామంలో భక్తిశ్రద్ధల వాతావరణం నెలకొని, ఆనందోత్సాహాలతో కార్యక్రమం ముగిసింది. కార్యక్రమంలో బీజేపీ రూరల్ అధ్యక్షులు గొట్లూరు చంద్ర, మల్లాకాలువ నాగరాజు, ఆంజనేయులు, స్థానిక గ్రామ పెద్దలు, కూటమి నాయకులు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఫీజు రియంబర్స్మెంట్స్ బకాయి విడుదల పోస్టర్లను ఆవిష్కరించిన తెదేపా నాయకులు.



**ధర్మవరం ఫిబ్రవరి 20, సీమ వార్త :** గత వైసీపీ ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో పెద్ద ఎత్తున పేరుకుపోయిన ఫీజురీఎంబర్స్మెంట్ బకాయిలను ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 20 నెలల కాలంలోనే 2986 కోట్ల రూపాయలను విడుదల చేయడం హర్షనీయమని టిడిపి నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గత ప్రభుత్వ హయాంలో కాలేజ్ యాజమాన్యానికి ఫీజు రియంబర్స్మెంట్ నిధులు విడుదల చేసేవారని ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పారదర్శకంగా ఫీజు రియంబర్స్మెంట్ నిధుల విడుదల చేయడం జరిగిందన్నారు. అనంతరం గత 20 నెలల ఎన్డీఏ ప్రభుత్వ పరిపాలనలో ఫీజు రీయంబర్స్మెంట్ బకాయిల విడుదల పోస్టర్లను టిడిపి కార్యాలయంలో విడుదల చేశారు. రాష్ట్రంలో గత వైసీపీ ప్రభుత్వ హయాంలో విద్యార్థుల హక్కులను కాల రాసిందని నారా లోకేష్ విద్యాశాఖ బాధ్యతలు చేపట్టినప్పటి నుండి విద్యా వ్యవస్థను సమూలంగా మార్పులు చేయడం జరిగిందని తెలిపారు. ఫీజు రియంబర్స్మెంట్ నిధుల విడుదలకు సహకరించిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు, రాష్ట్ర విద్య ఐటీ శాఖ మాత్యులు నారాలోకేష్ కు తెలుగుదేశంపార్టీ నాయకులు విద్యార్థులు తరపున కృతజ్ఞతలు తెలియజేశారు.

## ప్రమాద బాధితుని పరామర్శించిన వైసిపి సమన్వయకర్త మక్బూల్ అహమ్మద్



ప్రమాదంలో గాయపడిన ఆంజనేయులు ను పరామర్శిస్తున్న నాయకులు

**గాండ్లపెంట, ఫిబ్రవరి 20 సీమవార్త:** గత జనవరి నెలలో ఓ ప్రైవేట్ బస్సు ఢీకొన్న సంఘటనలో తీవ్రంగా గాయపడిన క్షతగాత్రుడు బండి ఆంజనేయులును శుక్రవారం కదిరి నియోజకవర్గం వైసీపీ సమన్వయకర్త మక్బుల్ అహ్మద్ పరామర్శించారు. ఈ సందర్భంగా రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి విశ్రాంతి తీసుకుంటున్న బండి ఆంజనేయులు ఇంటికి వద్దకు నేతలు వెళ్లి ప్రమర్శించారు. అనంతరం ఆంజనేయులు ఆరోగ్య సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం ప్రమాద బాధితుడికి సమన్వయకర్త మక్బూల్ అహ్మద్ రూ 10 వేలు ఆర్థిక సహాయం బాధితుడికి అందజేశారు. ఈ కార్యక్రమంలో కదిరి మాజీ ఆలయ కమిటీ చైర్మన్ జెరిపిటి గోపాలకృష్ణ, వైస్ కన్వీనర్ శంకర్ నాయుడు, మాజీ సర్పంచ్ హుస్సేన్ పీరా,వైసిపి నాయకులు మేకల నరసింహులు, అజీమ్, శ్రీరాములు, చంద్ర, గంగన్న, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన సాంకేతిక పరిజ్ఞానం పెంపొందించే ప్రత్యేక కార్యక్రమం.

**- ప్రిన్సిపాల్ సురేష్ బాబు.**



**ధర్మవరం ఫిబ్రవరి 20, సీమ వార్త;** ధర్మవరం పట్టణంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో సిఎస్ఈ ఈసీఈ విద్యార్థుల కోసం నూతన సాంకేతిక పరి జ్ఞానము పెంపొందించె ప్రత్యేక ఉపన్యాస కార్యక్రమాన్ని (మదనపల్లి ఇన్స్టిట్యూట్ అఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్) మిట్స్ డీమ్డ్ టు బి యూనివర్సిటీ వారి చే ఏర్పాటు చేయించామని కళాశాల ప్రిన్సిపాల్ సురేష్ బాబు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మిట్స్ డీమ్డ్ టు బి యూనివర్సిటీకి అధ్యాపకులు జి .బి. రేణుక, డాక్టర్ జి రెడ్డి హేమంత లు పాల్గొన్నారు. సిఎస్ఈ విద్యార్థుల కోసం "క్లౌడ్ కంప్యూటింగ్ , బ్లాక్చైన్ సాంకేతికతలు" అంశంపై అందించిన ఉపన్యాసంలో క్లౌడ్ టెక్నాలజీ ప్రాముఖ్యత, డేటా నిల్వ విధానాలు, సైబర్ భద్రత, బ్లాక్చైన్ నిర్మాణ విధానం, భవిష్యత్ ఉద్యోగావకాశాలపై సమగ్ర అవగాహన కల్పించారు. అదేవిధంగా డాక్టర్ జి రెడ్డి హేమంత ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ విద్యార్థుల కోసం వి.ఎల్.ఎస్ఐ టెక్నాలజీ అంశంపై ప్రసంగించి, విఎల్ఎస్ఐ రూపకల్పన ప్రాముఖ్యత, చిప్ డిజైన్ ప్రక్రియ, సెమీకండక్టర్ పరిశ్రమలో అవకాశాలు, పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా నైపుణ్యాల అభివృద్ధి గురించి వివరించారు. ఇలాంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థులు ఆధునిక సాంకేతిక రంగాలపై విస్తృత అవగాహన పొందడంతో పాటు తమ భవిష్యత్ దిశా నిర్దేశాలపై నిర్ణయం తీసుకోవచ్చని అన్నారు. ఈ కార్యక్రమానికి సహాయ సహకారాలు అందించిన మిట్స్ యూనివర్సిటీ యాజమాన్యానికి కళాశాల ప్రిన్సిపాల్ జె.వి సురేష్ బాబు విభాగాధిపతులు యెన్. బాల స్వామి,డాక్టర్ జి. హేమాంజ లు కృతజ్ఞతలు తెలిపారు.

# అంగరంగ వైభవంగా సిద్దేశ్వర స్వామి బ్రహ్మరథోత్సవం

- శివనామస్మరణతో మారుమారుమ్రోగిన దేవాలయ ప్రాంగణం
- వేలాదిగా తరలివచ్చిన భక్తులు

**అమరాపురం ఫిబ్రవరి 20 సీమవార్త :** మండల పరిధిలోని పవిత్ర పుణ్యక్షేత్రమైన హేమావతి గ్రామంలో వెలిసిన దక్షిణ భారతదేశంలోనే మానవృతిలో దర్శనమిచ్చే ఈశ్వరుని ప్రతిరూపం కలిగిన హెంజేరుసిద్దేశ్వర స్వామి శివరాత్రి బ్రహ్మోత్సవాలలో భాగంగా శుక్రవారం బ్రహ్మ రథోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు.భక్తుల శివనామస్మరణతో దేవాలయ ప్రాంగణం మారుమ్రోగింది. ఆలయ అర్చకులు స్వామి వారి మూల విగ్రహానికి తెల్లవారుజామునే అభిషేకం రుద్రాభిషేకం మరియు విశేష పూజా కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు . అదేవిధంగా స్వామివారి బ్రహ్మరథోత్సవం సందర్భంగా దేవదాయ శాఖ ఈవో నరసింహారాజు, ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ కరేగౌడ్ ఆధ్వర్యంలో విశేష పూజలు అనంతరం స్వామివారి ఉత్సవమూర్తిని మేళ తాళాలతో మరియు వద్దికేర గ్రామం నుండి వచ్చిన వివిధ కళాకారుల నృత్య ప్రదర్శనలు వీరగాసే సాంస్కృతిక కార్యక్రమాల నడుమ విశేష పూజల అనంతరం బ్రహ్మరథోత్సవం వద్దకు ఊరేగింపుగా తీసుకుని వచ్చారు. రంగురంగుల పూలతో అలంకరణ చేసిన బ్రహ్మ రథోత్సవానికి పురోహితులు రథాంగ హోమాన్ని నిర్వహించారు. అనంతరం స్వామివారి ఉత్సవమూర్తిని బ్రహ్మకరథోత్సవములో ఉంచారు. సందర్భంగా భక్తులు హర హర శంభో శంకర అని శివ నామస్మరణ చేస్తూ రథాన్ని లాగారు. ఈ కార్యక్రమంలో మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు సతీమణి ఉమాదేవి మరియు కుటుంబ సభ్యులు దేవాలయంలో విశేష పూజలు నిర్వహించి అనంతరం రథోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. అదేవిధంగా స్థానిక టిడిపి మండల కన్వీనర్ కృష్ణమూర్తి, జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు కేవఎన్ఎమ్ నరసింహమూర్తి, మండల ప్రధాన కార్యదర్శి నాగరాజు, సింగల్ విండో అధ్యక్షుడు గణేష్, నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షుడు మారుతీ ప్రసాద్, నియోజకవర్గ ఎస్సీ సెల్ మాజీ అధ్యక్షుడు జయకుమార్, మండల క్లస్టర్ కన్వీనర్లు నవీన్ కుమార్ ,కృష్ణమూర్తి, మండల క్లస్టర్ కో కన్వీనర్లు మంజు తారక్, చెన్నప్ప, తెలుగు యువతఉపాధ్యక్షుడు రఘు తదితరులు పాల్గొన్నారు. భక్తులు మొక్కుబడిగా అరటిపండ్లు బెల్లం రథానికి విసిరి మొక్కుబడి తీర్చుకున్నారు. బ్రహ్మ రథోత్సవ వేడుకల్లో ఆంధ్ర, తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు తదితర ప్రాంతాల నుంచి భక్తులు పాల్గొని మానవాకృతిలో దర్శనమిచ్చే శివునికి విశేష పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అత్యధిక సంఖ్యలో భక్తులు పాల్గొని బ్రహ్మ రథోత్సవ వేడుకలను విజయవంతంచేశారు. ఈ కార్యక్రమంలో మడకశిర సిఐ రాజకుమార్ సుబ్రహ్మణ్యం, అమరాపురం ఎస్సై వలిభాష, ఆగలి మడకశిర గుడిబండ ఎస్సైలు మరియు ఏఎస్ఐలు రామాంజనేయులు తమ సిబ్బందితో పాల్గొని గట్టి బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంల. భక్తులు మొక్కుబడిగా అరటిపండ్లు బెల్లం బొరుగులను పెద్ద రథానికి విసిరి మొక్కుబడి తీర్చుకున్నారు. మండల స్థాయి అధికారులు తహసిల్దార్ లక్ష్మీనరసింహం ఎంపీడీవో రామారావు ఆర్ఐ విన్సెంట్ పాల్ తదితరులు పాల్గొన్నారు. మద్దనకుంట గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ బూత్ కన్వీనర్ ఈరలింగప్ప ఆధ్వర్యంలో విచ్చేసిన భక్తులకు పానకం పెసరలు,





మజ్జిగలను పంపిణీ చేశారు. ప్రతి ఏటా బ్రహ్మోత్సవాల్లో బ్రహ్మరథోత్సవం సందర్భంగా భక్తులకు దాహార్తి తీర్చే కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు వీరలింగప్ప తెలిపారు.
ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కుమార్ స్వామి, గొల్ల మారనపల్లి రామచంద్రప్ప,కృష్ణమూర్తి, తిప్పజ్జ,, ఓంకార్ స్వామి, మాజీ ఎంపీపీ రామిరెడ్డి దయానంద్ ప్రకాష్ శ్రీనివాస్, గౌడ రంగప్ప, మహాలింగప్ప,విజయ్ గౌడ్, తదితరులుపాల్గొన్నారు. విచ్చేసిన ప్రముఖులకు దేవాదాయశాఖ మరియు ఆలయ కమిటీ వారిచే సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

# మహాశివరాత్రి ఉత్స వాలను ఘనంగా నిర్వహించారు

- స్వామివారి బ్రహ్మరథోత్సవానికి వేలాదిమంది భక్తులు రావడం సంతోషం
- ఆలయ చైర్మన్ రమ నందన్ ను సేవలపై ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ప్రశంసలు

**లేపాక్షి ఫిబ్రవరి20 సిమ వార్త :**ఈనెల 14 నుంచి 18 వరకు లేపాక్షి ఆల యంలో మహా శివరాత్రి పండుగలో ప్రత్యేక ఉత్సవాలలో మహాశివరాత్రి ఉత్స వాలు అత్య ద్భుతంగా విజయ వంతంగా నిర్వహిం చడం.. శివపార్వతుల బ్రహ్మరథోత్సవానికి వేలాది మంది భక్తులు ఈ ఏడాది పాల్గొనడం సంతోషంగా ఉందని హిందూపురం శాసన సభ్యులు నందమూరి బాలకృష్ణ ఆనందం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ నియోజకవ ర్గంలోని పలు అభి వృద్ధి కార్యక్రమాలకు



చేపడుతున్నారు. ఎమ్మెల్యే బాలకృష్ణ ను గురువారం రాత్రి లేపాక్షి దుర్గా వీరభద్ర స్వాముల ఆలయ చైర్మన్ రమానందన్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఆ సమ యంలో మహ శివరాత్రి ఉత్సవాలపై ఎమ్మెల్యే ఆరా తీయడం జరిగింది. ఐదు రోజులపాటు దేవాలయంలో విశే షంగా పూజలు, శివ రాత్రి జాగరణ, సాంస్కృతిక కార్య క్రమాలు, శివపా ర్వతుల బ్రహ్మర థోత్సవం, పూలపల్లకి, చండీ హోమం తదితర కార్యక్ర మాలను నిర్వహిం చినట్టు చైర్మన్ తెలిపారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ శివరాత్రి మహోత్స వాలను ఘనంగా నిర్వహించడం ఆనందంగా ఉందని, మండల అధికారులు నాయకులు అందర్నీ కలుపుకొని ఆధ్యా త్మిక కార్యక్రమాలు నిర్వహించడం గొప్ప విషయమని ఎమ్మెల్యే చైర్మన్ అభినం దించారు. అనంతరం ఆయనకు ఆలయ తీర్థప్రసాదాలు నంది జ్ఞాపికను అందజేశారు.

# ఆదర్శ పాఠశాలలో 6వ తరగతి ప్రవేశం కోసం దరఖాస్తు ఆహ్వానం

**అమరాపురం ఫిబ్రవరి 20 సీమవార్త :** అమరాపురం ఆదర్శపాఠశాలలో 2026-27 విద్యా సంవత్సరానికి గానూ 6వ తరగతిలో ప్రవేశం కోసం ఈనెల 23 నుండి, మార్చి 31 వరకు దరఖాస్తులను ఆన్లైన్ ద్వారా స్వీకరిస్తున్నట్లు ప్రిన్సిపాల్ కె .ప్రియాంక తెలిపారు. అదేవిధంగా ఏప్రిల్ 12వ తేదీన ప్రవేశ పరీక్షను అమరాపురం ఆదర్శ పాఠశాల యందు ఉదయం 10 గంటల నుండి 12 గంటల వరకు నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. ప్రవేశ పరీక్ష 5వ తరగతి స్థాయిలో తెలుగు/ఇంగ్లీష్ మీడియంలో ఉంటుందన్నారు. ఏప్రిల్ 27న మెరిట్ జాబితా విడుదల, ఏప్రిల్ 30వ తేదీన విద్యార్థుల సర్టిఫికెట్లను పరిశీలించడం జరుగుతుందని ఆమె తెలిపారు. ప్రభుత్వ, ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలలో 2025బి26 విద్యా సంవత్సరంలో ఐదవ తరగతి చదువుతూ ప్రమోషన్ పొందిన విద్యార్థులు అర్హులని, ఓసి ,బీసీలకు 200 రూపాయలు, ఎస్సీ,



ఎస్టీలకు 125 రూపాయలు పరీక్ష రుసుము చెల్లించాల్సి ఉంటుందన్నారు. ఈనెల 23 నుండి 31వ తేదీ వరకు నెట్ బ్యాంకింగ్ ద్వారా గాని క్రెడిట్ డెబిట్ కార్డు ద్వారా గాని పరీక్షలు చెల్లించవచ్చని, వారికి కేటాయించిన జర్నల్ నెంబర్ ఆధారంగా https://apms.apcfss.in / www.cse.ap.gov.in లో దరఖాస్తు చేసుకోవాలని ఆమె కోరారు. ఈ అవకాశాన్ని ఐదవ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. ఆదర్శ పాఠశాలలు అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే ఆంగ్లమాధ్యమంలో బోధన అందించడంతోపాటు ప్రభుత్వం ఆదునాతన సౌకర్యాలతో, మధ్యస్థలభోజనం సౌకర్యం, ఉచితంగా పాఠ్యపుస్తకాలు అందించి విద్యను ప్రోత్సహిస్తున్నట్లు ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

## మోడల్ స్కూల్ సమీపంలో గుడిసెలు వేసుకున్న దళితులు. తొలగించిన రెవెన్యూ అధికారులు.

**గుత్తి సీమ వార్త ఫిబ్రవరి 20:** గుత్తి మున్సిపాలిటీ పరిధిలోని ఏపీ మోడల్ స్కూల్ సమీపంలో గల ప్రభుత్వ స్థలంలో గత మూడు రోజుల క్రితం గుత్తి పట్టణం మరియు సమీపంలోని కోళ్ల ఫారంలో నివాసం ఉండే దళితులు గుడిసెలు వేసుకున్నారు. ప్రభుత్వ అధికారులు తమకు పది సంవత్సరాలుగా ఇండ్లపట్టాలి ఇవ్వటం లేదని దీంతో తాము ఇళ్లలో నివాసం ఉండాల్సి వస్తుందని రోజు కూలీలుగా బతుకుతున్న తాము ఇళ్లకు అద్దెలు చెల్లించలేక ఇబ్బందులు పడుతున్నామన్నారు. ఎల్లమ్మ మరియు ముత్యాలపాల ఆధ్వర్యంలో 50 మంది పేదలు మోడల్ స్కూల్ సమీపంలోని గుట్టపైన గల





ఆరుబయట స్థలంలో గుడిసెలు ఏర్పాటు చేస్తున్నారు. రెవిన్యూ అధికారులు పరిశీలించి తమకు ఇళ్ళ పట్టాలి ఇవ్వాలని వాళ్ళ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు. అయితే గురువారం రెవెన్యూ అధికారులు వచ్చి తమ్ముడు ఏర్పాటు చేసుకున్న గుడిసెలను బలవంతంగా తొలగించారన్నారు. అధికారులు పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో కోట్ల విలువ చేస్తే ప్రభుత్వ స్థలాలు అన్యాక్రాంతంఆవుతుండగా వాటిని పరిరక్షించలేని రెవెన్యూ అధికారులు తమ గుడిసెలను బలవంతంగా తొలగించడంలో ఎంతవరకు న్యాయమని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కడు నిరుపేదలమైన తమపై రెవెన్యూ అధికారులు నియోజకవర్గం ఎమ్మెల్యే జిల్లా కలెక్టర్ లు దయతో తమ సమస్యలను పరిష్కరించాలని వారు విజ్ఞప్తి చేస్తున్నాడు

## ఆర్థిక అక్షరాస్యత భవిష్యత్తుకు భరోసా

....కెనరా బ్యాంకు బ్యాంక్ మేనేజర్ అన్సారీ , రెక్క , ఆర్థిక అక్షరాస్యత కౌన్సిలర్స్ వీర మారుతి, నారాయణ ,నీరజ

**కదిరి ఫిబ్రవరి 20 సీమ వార్త.:** బెరీ పల్లి మహిళా సమాఖ్య మరియు మెప్మా సి ఓ గిరి సహకారంతో బేరిపల్లి నందు ఆర్థిక అక్షరాస్యత పై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కెనరా బ్యాంకు బ్యాంక్ మేనేజర్ అన్సారీ , ఆర్థిక అక్షరాస్యత కౌన్సిలర్స్ వీర మారుతి, నారాయణ, నీరజ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పొదుపును అలవాటు చేసుకోవాలి. ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన పథకాలను అర్హులందరూ వినియోగించుకోవాలి . 10 సంవత్సరాల లోపు ఆడబిడ్డలు గల తల్లిదండ్రులు సుకన్య సమృద్ధి యోజన పథకాన్ని ప్రారంభించాలి , అన్ క్లైమ్ డిపాజిట్లను తెలుసుకొని కంప్లైంట్ డిపాజిట్ డబ్బులను విత్డ్రా చేసుకోవాలి, కంటి చూపు లేని వారు ఆర్బిఐ వారి మనీ యాప్ ద్వారా నోటు విలువ తెలుసుకోవచ్చు ,సైబర్ క్రైమ్ గురైనప్పుడు 1930 కి ఫోన్ చేయాలి. మెప్మ ఆర్ పి మంజుల మాట్లాడుతూ గ్రామంలో ప్రతి ఒక్కరికి సురక్ష బీమా జీవన్ జ్యోతి బీమా చేసుకొనేల కృషి చేస్తానని తెలిపారు. మెప్మా సి ఓ గిరి , ఆంజనేయులు మాట్లాడుతూ బ్యాంకు ఇచ్చు రుణాలు సక్రమంగా జీవనోపాధిక వినియోగించుకోవాలని ఖర్చులను తగ్గించి పొదుపుని అలవాటు చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కెనరా బ్యాంక్ బిజినెస్ కరస్పాండెడ్ మహేంద్ర నాయుడు , సమాఖ్య లీడర్లు హెచ్ ఆర్ పి వాణి మరియు సంఘ సభ్యులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## ట్రాన్స్ జెండర్లు సంక్షేమం కోసం ప్రభుత్వం చొరవ చూపాలి

- అసెంబ్లీ లో ట్రాన్స్ జెండర్లు సమస్యలపై ప్రస్తావన.

**పుట్టపర్తి ఫిబ్రవరి 20 సీమ వార్త:** రాష్ట్రంలో ట్రాన్స్ జెండర్లు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ప్రభుత్వం వారి సంక్షేమం కోసం చర్యలు తీసుకోవాలనీ ప్రభుత్వం ద్వారా ముఖ్యమంత్రి చంద్రబాబును పుట్టపర్తి ఎమ్మెల్యే అసెంబ్లీలో కోరారు. విజయవాడ అమరావతిలో జరుగుతున్న శాసనసభ సమావేశాల్లో శుక్రవారం ప్రశ్నోత్తరాల సమయంలో ట్రాన్స్ జెండర్లు సమస్యలపై పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి అసెంబ్లీ వేదిక ద్వారా ప్రత్యేకంగా ప్రస్తావించారు. ట్రాన్స్ జెండర్లు డిగ్రీ,నర్సింగ్ ,బిటెక్ వంటి టెక్నికల్ కోర్సులు పూర్తి చేసినవారు ఉన్నారని. గత జనవరిలో మహిళా శిశు సంక్షేమం,వయో వృద్ధులు ,వికలాంగులు ,ట్రాన్స్ జెండర్లు సంక్షేమ అభివృద్ధిపై తిరుపతి లో శాసన సభ మహిళా కమిటీ సభ్యులు పర్యటించినప్పుడు ట్రాన్స్ జెండర్లు పలు సమస్యలను కమిటీ సభ్యురాలైన తన దృష్టికి తీసుకొచ్చారని గుర్తు చేశారు. బాగా చదువుకొన్నప్పటికీ ఎలాంటి ఉద్యోగాలు రావడం లేదని ప్రభుత్వ ఉద్యోగాల్లో రిజర్వేషన్లు కల్పించాలని ట్రాన్స్ జెండర్లు కోరినట్లు తెలిపారు. అదే విధంగా వీరికి బ్యాంకులు కూడా రుణాలు ఇవ్వడం లేదని కనీసం స్వయం ఉపాధి కింద ఆర్థిక రుణాలు బ్యాంకులు ఇచ్చే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రత్యేకంగా కోరారు. ట్రాన్స్ జెండర్లు సమస్యలపై ప్రభుత్వం స్పందించి వారి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రభుత్వానికి కోరారు.



## సంస్కృతి కళాశాలలో ముగిసిన శిక్షణా కార్యక్రమం.

**పుట్టపర్తి ఫిబ్రవరి 20 సీమ వార్త.:** సంస్కృతి స్కూల్ ఆఫ్ ఇంజనీరింగ్ లో ఎలక్ట్రిక్ వాహన (జుఎ) డిజైన్‌పై ప్రత్యేక వర్క్‌షాప్ ను కళాశాలలు శుక్రవారం నిర్వహించారు. ఎంప్లాయి బిలిటి సీఎం ఎక్సలెన్స్ సెంటర్ కార్యక్రమంలో భాగంగా ఆంధ్రప్రదేశ్ డిల్లి డెవలప్మెంట్ కార్పొరేషన్ సహకారంతో బి.టెక్ విద్యార్థుల కోసం ఈ శిక్షణా కార్యక్రమం . కళాశాల యాజమాన్యం ఈ శిక్షణా కార్యక్రమాలను ప్రారంభించినందుకు ఏపీ ఎస్ ఎస్ డి సి సంస్థకు కృతజ్ఞతలు తెలియజేశారు. రెండవ సంవత్సరం బి.టెక్ ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్ (జుజుజు) విద్యార్థుల కోసం ఒక వారం పాటు ఆఫ్‌లైన్ విధానంలో నిర్వహించబడిన ఈ వర్క్‌షాప్ గురువారంతో విజయవంతంగా ముగిసింది. ఈ కార్యక్రమంలో 49 మంది విద్యార్థులు పాల్గొన్నరు ఇండోయూరో సింక్రనైజేషన్ ప్రైవేట్ లిమిటెడ్ నిపుణుల ద్వారా ఎలక్ట్రిక్ వాహనాల రూపకల్పన, బ్యాటరీ మేనేజ్‌మెంట్ సిస్టమ్స్, మోటార్ డిజైన్, పవర్ ఎలక్ట్రానిక్స్ , సస్టైనబుల్ ఆటోమోటివ్ టెక్నాలజీపై ప్రాక్టికల్ అవగాహన కల్పించబడింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ, ఇటువంటి శిక్షణా కార్యక్రమాలు విద్యార్థుల సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించడంతో పాటు భవిష్యత్‌లో ఉపాధి అవకాశాలను మెరుగుపరుస్తాయని తెలిపారు. కళాశాల యాజమాన్యం కూడా విద్యార్థులు ఆధునిక సాంకేతిక రంగాలలో ముందుండేలా మరిన్ని నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించేందుకు కట్టుబడి ఉన్నామని వారు తెలిపారు.



## నేడు మడకశిరకు కుంచిటిగ వక్కలిగలు తరలిరండి

- శ్రీ సాయి విద్యానికేతన్ పాఠశాల కరస్పాండెంట్ నాగోనపల్లి మంజునాథ్

**అమరాపురం ఫిబ్రవరి 20 సీమవార్త:** మడకశిర నియోజకవర్గంలోని కుంచిటిగ వక్కలిగ కుల బాంధవులు నేడు శనివారం తేదీన మడకశిర లోని బేగార్లపల్లి క్రాస్ వద్ద నూతనంగా నిర్మిస్తున్న కళ్యాణమండపం వద్ద సమావేశాన్ని ఏర్పాటు చేసిన ట్లు అమరాపురం వక్కలిగసేవా సమితి కార్యదర్శి శ్రీ సాయి విద్యానికేతన్ పాఠశాల కరస్పాండెంట్ నాగోనపల్లి మంజునాథ్ పిలుపునిచ్చారు.నియోజకవర్గంలో ప్రస్తుతం ఉన్న కుంచిటీగ వక్కలిగ సంఘం కార్యవర్గ కాల పరిమితి ముగిసినందున నియోజకవర్గం లో కొత్త కార్యవర్గాన్ని ఏర్పాటు చేసుకొనుటకు చర్చించబడునని, అందుకుగాను మడకశిర నియోజకవర్గంలో ఉన్నటువంటికుంచిటిగ వక్కలిగ కుల బాంధవులందరూ తప్పకుండా హాజరు కావలసిందిగా అయనపేర్కొన్నారు. .బేగార్లపల్లి క్రాస్ వద్ద నూతనంగా నిర్మిస్తున్న కళ్యాణమండపం మడకశిరకుంచిటిగసమాజం అభివృద్ధి మన ధ్యేయమన్నారు. భవిష్యత్తులో మా సమాజ పిల్లలకు చేపట్టాల్సిన అంశాల గురించి చర్చించడంతోపాటు నూతన సంఘం కార్యవర్గ ఏర్పాటుపై చర్చించడం జరుగుతుందని అత్యధిక సంఖ్యలో హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.



## బ్రహ్మరథోత్సవంలో ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు సతీమణి



**అమరాపురం ఫిబ్రవరి 20 సీమవార్త:** మండల పరిధిలోని పవిత్ర పుణ్యక్షేత్రమైన హేమావతి హేంజేరు సిద్దేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం జరిగిన బ్రహ్మ రథోత్సవంలో మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు సతీమణి ఉమాదేవి పాల్గొని స్వామి వారికి విశేష పూజలు నిర్వహించి రథోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వామివారి దర్శనం అనంతరం ఆలయ అర్చకులు మరియు ఆలయ కమిటీ చైర్మన్ కరేగౌడ్, ఈవో నరసింహమూర్తి, ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కుంచిటిగ వక్కలిగ కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ, జిల్లా టిడిపి ఉపాధ్యక్షులు రత్నమ్మ నరసింహమూర్తి, టిడిపి మండల కన్వీనర్ కృష్ణమూర్తి, సింగల్ విండో అధ్యక్షుడు గణేష్, టీచర్ సూర్యనారాయణ, గొల్ల మారనపల్లి రామచంద్రప్ప, ప్రకాష్ ,కుమార్ స్వామి, మాజీ నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు జయకుమార్, తిప్పజ్జ, క్లస్టర్ కన్వీనర్ కృష్ణమూర్తి శివకుమార్, శ్రీనివాస్, డీలర్ల సంఘం అధ్యక్షుడు తిప్పేస్వామి, మాజీ సర్పంచ్ చంద్రశేఖర్ గౌడ్, గౌడ రంగప్ప, విజయ్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు

## రైతుల బుక్కులపై... నీ ఫోటో ఏంటి జగన్..!!

-మొదటిపేజీ తరువాయి

నియోజకవర్గంలో రెండు విద్యుత్ సబ్ స్టేషన్లను మంజూరు చేశారని.. ఇంకా సోమలదొడ్డి, బండమీదపల్లి, మన్నీల, ఆలమూరు, వేపకుంట, దాదులూరు, న్యామద్దల గ్రామాలలో నూతన సబ్ స్టషన్లు మంజూరు చేయాలని కోరారు. ఇప్పటికే దరఖాస్తు చేసిన 15వందల మంది రైతులకు ట్రాన్స్ ఫార్మర్లు, ఇతర మెటీరియల్, 100కిలోమీటర్లు కేబుల్ మంజూరు చేయాలన్నారు. నియోజకవర్గంలో విద్యుత్ సిబ్బంది కొరత ఉందని.. లైన్ మెన్లు, ఏ.ఈ లను నియమించాలని కోరారు. ఎన్ని చర్యలు తీసుకున్నా.. అక్కడక్కడ లో ఓల్టేజ్ సమస్య ఏర్పడుతోందని దీనిని పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. మరోవైపు రెవెన్యూశాఖకు రూ"3868కోట్లు కేటాయించినందుకు ముఖమంత్రి చంద్రబాబు, ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ కు కృతజ్ఞతలు తెలిపారు. రాయలసీమ నేలపై పుట్టిన ఓ మహిళా ప్రజాప్రతినిధిగా, భూమి అంటే ఏంటి.. ఆ విలువ ఏంటి అనేది నాకు బాగా తెలుసన్నారు. భూమి అంటే కేవలం ఆస్తి కాదు రైతు భవిష్యత్తు అని సునీత అన్నారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో తీసుకున్న నిర్ణయాలు, రాజకీయ అక్రమాల వల్ల రాష్ట్రంలో భూముల రికార్డులు గందరగోళంగా మారాయాన్నారు. రైతు తన సొంత భూమి పత్రం చూసుకుని కూడా భయపడే పరిస్థితి ఏర్పడిందన్నారు. రైతు పాసుపుస్తకంపై రాజముద్ర కాకుండా సైకో సీఎం ఫోటో వేసుకున్నారని విమర్శలు చేశారు. సుమారు 7వేల గ్రామాల్లో నిర్వహించిన రీ-సర్వేలో భారీ లోపాలు బయటపడ్డాయని.. 5వేల గ్రామాల్లో పంపిణీ చేసిన భూ హక్కు పత్రాల్లో తీవ్రమైన తప్పులు దొర్లాయన్నారు. ఈ ప్రభుత్వంలో నిర్వహించిన గ్రామసభల్లో 7లక్షల 50వేల ఫిర్యాదులు రావడం గత పాలన వైఫల్యానికి అద్దం పడుతోందన్నారు. మేము ఎక్కడికి వెళ్లిన రెవెన్యూ సమస్యలే మాకు వినిపిస్తున్నాయన్నారు. భూ హక్కు పత్రాలపై రాజకీయ నేత ఫోటోలు ముద్రించడం పరిపాలనా అహంకారానికి నిదర్శనమని సునీత వ్యాఖ్యానించారు. సర్వే రాళ్లపై బొమ్మల కోసం 7వందల కోట్లు, పత్రాలపై ఫోటోలకు 22కోట్లు ఖర్చు చేయడం ప్రజాధన దుర్వినియోగం కాదా అని వైసీపీని నిలదీశారు. వీటిన్నింటినీ కూటమి ప్రభుత్వం వచ్చాక ముఖ్యమంత్రి చంద్రబాబు సరి చేశారన్నారు. ఇది రైతుల నమ్మకాన్ని నిలబెట్టిన ప్రభుత్వం అని ఎమ్మెల్యే సునీత అన్నారు.

## సత్యన్న కు శాసన సభాధ్యక్షుని ప్రశంస

-మొదటిపేజీ తరువాయి

తెలిపారు. ఈ ఆసుపత్రిలో ఎంసిహెచ్ నిర్మాణం కోసం గత ప్రభుత్వం 2020లో పరిపాలనా అనుమతి ఇచ్చిన అనంతరం పనులు మందకొడిగా సాగాయని, తొలుత మొత్తం 7 అంతస్తులతో ఈ బ్లాకు నిర్మాణం జరగాలని అప్పటి ప్రభుత్వం నిర్ణయించినా 2 ఫ్లోర్ల నిర్మాణాలను మాత్రమే గత ప్రభుత్వం చేపట్టిందని, అయితే 5 అంతస్తుల నిర్మాణ పనులకు కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టిందని మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ వివరించారు. ఆర్ అండ్ బి స్థలానికి సంబంధించిన అంశాలను సంబంధిత అధికారులతో చర్చించామని ఆయన అన్నారు. పిఎంఅభిమ్ పథకం కింద చేపట్టిన 50 పడకల క్రిటికల్ కేర్ బ్లాకు నిర్మాణాన్ని శీఘ్రతరం చేశామని, మరో 3 నెలల్లో దీన్ని పూర్తి చేస్తామని మంత్రి సభకు తెలిపారు.ఆసుపత్రిలో ఉచిత మందుల సరఫరా గురించి మంత్రి స్పందిస్తూ...ఈ విషయంలో గత ప్రభుత్వం రూ.1000 కోట్ల మేర బకాయిలు పెట్టి సరఫరాదారులకు బిల్లులు చెల్లించకపోవడంతో కూటమి ప్రభుత్వం అధికారంలోకొచ్చిన మొదట్లో ఈ విషయంలో సమస్యలు ఎదురైన మాట వాస్తవమేనని సభకు తెలిపారు. అయితే కూటమి ప్రభుత్వం బకాయిలను చెల్లించి మందుల సరఫరా వ్యవస్థను గాడిన పెట్టడంతో మందుల సరఫరా సజావుగా జరుగుతోందని మంత్రి అన్నారు. గతానికి భిన్నంగా మందులకు సంబంధించిన మొత్తం కేటయింపుల్లో 20 శాతం మేరకు ఆసుపత్రుల స్థాయిలో అవసరాలను బట్టి మందుల్ని కొనుగోలు చేసేందుకు వెసులుబాటు కల్పించడంతో సత్ఫలితాలొస్తున్నాయని మంత్రి వివరించారు. అనంతపురం ఆసుపత్రిలో పరిశుభ్రత (శానిటేషన్) మరియు భద్రత(సెక్యూరిటీ) సేవలకు సంబంధించి సభ్యురాలు పల్లె సింధూరారెడ్డి అడిగిన అనుబంధ ప్రశ్నకు మంత్రి సవివరమైన సమాధానమిచ్చారు.

## కూటమి కులాసాగా లేదు..!!

-మొదటిపేజీ తరువాయి

ప్రతిపక్ష వైకాపాలో ఉంది. అదే విధంగా గత సార్వత్రిక ఎన్నికలలో ఓటమి గుణపాఠం వైకాపాలో కనువిప్పు కలిగింది. వైకాపా శ్రేణుల నిర్లక్ష్యం గత ఎన్నికలలో ఓటమికి దారి తీసిందని, ఈ ఓటమి ద్వారా జ్ఞానోదయం కలిగిందని ఈ ఎన్నికలలో కలసి కట్టుగా పనిచేసి పార్టీని స్థానిక స్థంస్థలలో వైకాపాను గెలిపించుకుంటామని వైకాపా నేతలు అంటున్నారు.ఏది ఏమైనా గెలుపుపై ఇరు పార్టీలలో ధీమా వ్యక్తం అవుతోంది. కాగా సర్పంచ్ ఎన్నికల పట్ల మాత్రం అన్ని వర్గాల్లో ఆసక్తి కనబడుతోంది. మరో మూడేళ్లలో సార్వత్రిక ఎన్నికలలో విజయం సాధించాలంటే స్థానికంగా పార్టీకి బలం ఖచ్చితంగా ఉండాలి.ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకుని స్థానిక సంస్థలలో మెజార్టీ స్థానాలను కైవసం చేసుకునేందుకు నువ్వా..నేనా అని పోటీ పడక తప్పని పరిస్థితి ఇరు పార్టీలలో ఉంది...కాగా నూతనంగా ప్రభుత్వం ఏర్పడ్డాక చాలా గ్రామాలలో ఇరు పార్టీల కార్యకర్తల ఘర్షణలకు పాల్పడిన నేపథ్యంలో స్థానిక సంస్థల ఎన్నికలలో మళ్ళీ ఘర్షణలు ఏర్పడే ప్రమాదం కూడా లేకపోలేదు..ఇలాంటి అన్ని అంశాలను దృష్టిలో ఉంచుకుని అన్ని పార్టీల నియోజకవర్గ స్థాయి నాయకులు గ్రామాల వారిగా తమ అభ్యర్థుల ఎంపిక విషయంలో రహస్యంగా కుస్తీ పడుతున్నట్లు సమాచారం..ఇదిలా ఉండగా కూటమి నాయకులు అందరూ ఊహించినట్లు కులాసాగా లేరు.ఇప్పటివరకు ప్రభుత్వం అభివృద్ధికి నిధులు విడుదల చేయకపోవడం, పార్టీని నమ్ముకున్న ద్వితీయ శ్రేణి నాయకులను సంతృప్తి పరిచేందుకు కాంట్రాక్ట్ పనులు మంజూరు చేసే అవకాశం లేకపోవడంతో రాష్ట్రంలో అధికారంలో ఉండి కూడాఆనందం మిగలడం లేదు.అంతేగాక మూడు పార్టీల కూటమి కావడం తో స్థానికంగా అన్ని పార్టీల్లో సమన్వయం లేదు.అన్ని విషయాలలో టిడిపి పెత్తనం తప్ప మిగిలిన కూటమిలోని రెండు పార్టీల నేతలు,కార్యకర్తలు పూర్తిగా తమ అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు .

# లేపాక్షి వీర భద్రుని అనుగ్రహం.....కష్టాలను దూరం చేస్తుంది.





**.....ఆది దేవుని ఆశీ స్సులతో అందరూ బాగుండాలి.**

**లేపాక్షి ఆలయాన్ని సంద ర్శించిన తెలంగాణ రాష్ట్ర సిపి సజ్జనార్.**

**సిపి సజ్జనార్‌కు ఘనంగా స్వాగతం పలికిన ఆలయ చైర్మన్ రమానందన్.**





లేపాక్షి ఫిబ్రవరి 20 సీమ వార్త : మహా శివరాత్రి పర్వ దినాలలో ప్రత్యేక పూజలు అందుకున్న శివపార్వతుల ఆశీ స్సులు.. దుర్గ వీరభద్ర ఆది దేవుని ఆశీ స్సులతో ప్రజలంద రూ సుఖసంతోషంగా జీవించాలని హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సజ్జనార్ ఆకాంక్షించారు. శుక్రవారం సాయంత్రం లేపాక్షి దుర్గా వీరభద్ర ఆలయాన్ని ఆయన కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఆయనకు ఆలయ చైర్మన్ రమానందన్ ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం దుర్గావీరభద్ర స్వాము లకు ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆపై చైర్మన్ సజ్జనార్ కు తీర్థ ప్రసాదాలు అం దించారు. ఆశీర్వాద మండపంలో చైర్మన్ అధ్యక్షతన ఆలయ అర్చకులు ప్రత్యేక ఆశీర్వాదం చేసి ఆలయ జ్ఞాపికను అందజేశారు. మహాశివరాత్రి ఉత్సవాలను విజయ వంతంగా ముందుకు నడిపిన చైర్మన్ రమా నందన్ ను ఆయన అభినందించారు.

# మైత్రీవనంలో భారీ అగ్ని ప్రమాదం




**హైదరాబాద్ :** హైదరాబాద్‌లోని మైత్రీవనంలో భారీ అగ్ని ప్రమాదం జరిగింది. నీలగిరి బ్లాక్‌లో దుర్ఘటన జరిగింది. దట్టమైన పొగలు వ్యాపించడంతో ఆ ప్రాంతమంతా ఒక్కసారిగా షాక్‌కి గురైంది. ఏం జరుగుతుందో తెలియక జనం భయంతో పరుగులు తీశారు. సమాచారం అందుకున్న అధికారులు అక్కడకు వచ్చి మంటలను ఆర్పుతున్నారు. నీలగిరి బ్లాక్‌లో జరిగిన ప్రమాదంలో కొందరు విద్యార్థులు చిక్కుకున్నారు. నాల్గో అంతస్తులోని ఓ ఇనిస్టిట్యూట్‌లో చిక్కు కున్న విద్యార్థులను అధికారులు అతి కష్టమ్మీద బయటకు తీసుకొచ్చారు. బాల్కనీ నుంచి వారిని సురక్షితంగా కిందికి దించారు. అమీర్‌పేటను ఐటీ ఉద్యోగాలకు గుండెకాయగా చెబుతుంటారు.అలాంటి ప్రాంతంలో షార్ట్ సర్క్యూట్ జరగడం అగ్నికీలలు ఎగసిపడటం అందర్నీ ఆందోళనకు గురి చేసింది. వేల మంది విద్యార్థులతో నిరంతరం రద్దీగా ఉండే మైత్రీవనం వాణిజ్య సముదాయంలోని నీలగిరి బ్లాక్‌లో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. భవనంలోని నాల్గో అంతస్తులో ఉన్న కోచింగ్ సెంటర్ నుంచి పొగలు రావడంతో అంతా పరుగులు పెట్టారు. ఉదయం సాధారణ పని వేళల్లో మైత్రీవనం సముదాయం ఐటీ నిరుద్యోగులతో కిటకిటలాడుతున్న సమయంలో ప్రమాదం జరిగింది. నీలగిరి బ్లాక్ భవనంలో నాల్గో అంతస్తులో ఉన్న శిక్షణా సంస్థకు సమీపంలో ఉన్న ప్యానెల్‌లో షార్ట్ సర్క్యూట్ జరిగింది. ఆ దెబ్బకు వైరింగ్ మొత్తం కాలిపోయింది. నిమిషాల వ్యవధిలోనే భవనం మొత్తం దట్టమైన పొగ అలుముకోవడంతో లోప ఉన్న విద్యార్థులు, సిబ్బంది ఉక్కిరిబిక్కిరి అయ్యారు. ప్రమాదాన్ని గుర్తించిన స్థానికులు, అభ్యర్థులు కొందరు మెట్ల మార్గంలో బయటకు వచ్చేశారు. సమాచారం అందుకున్న పోలీసులు, అగ్నిమాపక సబ్బంది యుద్ధ ప్రాతిపదికన ఘటనా స్థలానిక చేరుకున్నారు. భవనం లోపలికి వెళ్లే మార్గాలు పొగతో నిండిపోయాయి. ఆ మార్గాల్లో చిక్కుకున్న బాధితులను తీసుకురావడం ఇబ్బందని గ్రహించి బాల్కనీ ద్వారా వారిని రెస్క్యూ చేశారు. పెద్ద పెద్ద నిచ్చెలను వినియోగించి ఒక్కొక్కర్ని కిందికి దించారు. ఒక వేళ రెస్క్యూ ఆపరేషన్ సమయంలో ఎవరైనా ప్రమాదవశాత్తు కింద పడినా గాయాలు కాకుండా ఉండేందుకు భవనం కింద సేఫ్టీ నెట్‌లు కూడా ఏర్పాటు చేశారు. విద్యార్థుల ప్రాణాలు కాపాడ టంలో అక్కడే ఉన్న విద్యార్థులు, ఉద్యోగులు, సహాయక చర్యల్లోపాల్గొన్నారు.సహాయక చర్యల సమయంలో అగ్నిమా పక సిబ్బందికి కొన్ని ప్రధాన సవాళ్లు ఎదురయ్యాయి. మైత్రీవ నం భవనం చుట్టూ, కింద భారీగా ఏర్పాటు చేసిన హోర్డింగ్స్ ఇబ్బంది కలిగించాయి. భవనం చుట్టూ వేలాడుతుండటం వల్ల నిచ్చెలు వేయడానికి, చిక్కుకున్న వారిని దించేందుకు తీవ్రంగా శ్రమించాల్సి వచ్చింది. హైదరాబాద్ మెట్రో పాలి టన్ డెలవప్‌మెంట్ అథారిటీ దీన్ని ఈ భవనాన్ని నిర్మించింది. ఇది 1.8 ఎకరాల్లో విస్తరించి ఉంది. ఇది ఐటీ శిక్షణ కేంద్రాలకు, కో వర్కింగ్ స్పేస్‌లకు అడ్డాగా ఉంది. ఇక్కడ ప్రతి రోజూ వేలాది మంది అభ్యర్థులు ఐటీ రంగాల్లో ట్రైనింగ్ తీసుకుంటారు. అగ్ని ప్రమాదం జరిగిన నీలగిరి భవనాన్ని అధికారులు మూసివేశారు. మంటలు పూర్తిగా అదుపులోకి వచ్చినా అక్కడ పరిస్థితులు చెక్ చేసి ఎలాంటి ప్రమాదాలు జరగవని నిర్ధారించుకున్న తర్వాతే బ్లాక్‌ను ఓపెన్ చేస్తామని అధికారులు చెబుతున్నారు. అగ్ని ప్రమాదం జరిగితే ప్రజల ప్రాణాలు సురక్షితంగా రక్షించే పరిస్థితులు ఉన్నాయో లేదో అనే అంశంపై కూడా అధికారులు విచారణ చేయనున్నారు.

# 800 రోజులు పూర్తయినా అమలు కాని ఆరు గ్యారెంటీలు

సిద్దిపేట : సిద్దిపేట పట్టణంలోని 37వ వార్డులో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని మాజీ మంత్రి హరీష్ రావు శుక్రవారం ప్రారంభించారు.

హరీష్ రావు మీడియాతో మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సగం కాలం పూర్తయింది. ఆనాడు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంకా గాంధీ, రేవంత్ రెడ్డి అందరూ బాండ్ పేపర్ల మీద రాసిచ్చి 100 రోజుల్లో ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని హామీలు ఇచ్చారు. కానీ, 100 రోజులు కాదు కదా.. 800 రోజులు పూర్తయినా ఇప్పటికీ ఆరు గ్యారెంటీలు అమలవుతున్న దాఖలాలు లేవని అన్నారు.

ఎస్సీ డిక్లరేషన్ పేరిట దళితులకు 18% రిజర్వేషన్లు, ఎస్సీ సబ్ ప్లాన్ అమలు చేస్తామని మోసం చేశారు. చదువుకునే పిల్లలకు టెన్త్ పాస్ అయితే రూ. 10,000, ఇంటర్ పాస్ అయితే రూ. 25,000, డిగ్రీకి రూ. 50,000, పీజీ చదివితే లక్ష రూపాయలు ఇస్తామని చెప్పి.. ఈరోజు వరకు ఒక్క విద్యార్థికి కూడా ఒక్క రూపాయి ఇచ్చిన పాపాన పోలేదు. కనీసం కేసీఆర్ గారు ఇచ్చిన ఫీజు రీయింబర్స్మెంట్ డబ్బులు కూడా రావడం లేదని అన్నారు.

కామారెడ్డి బీసీ డిక్లరేషన్ సభకు సిద్దరామయ్య ని తీసుకొచ్చి, బీసీ సబ్ ప్లాన్ అమలు చేస్తామని చెప్పారు. బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పిస్తామని, ఏటా రూ. 20,000 కోట్ల బడ్జెట్ కేటాయిస్తామని చెప్పి, అధికారంలోకి వచ్చాక బీసీలకు కాంగ్రెస్ పార్టీ మొండిచేయి చూపింది. వరంగల్ సభలో రైతు డిక్లరేషన్ అని చెప్పి రాహుల్ గాంధీ మాయమాటలు చెప్పారు. ఏటా రూ. 15,000 రైతుబంధు, పంటల బీమా, అన్ని పంటలకు బోనస్ ఇస్తామని చెప్పి రైతులను నిలువునా దగా చేశారు.

కాంగ్రెస్ ప్రభుత్వం రైతులు, బీసీలు, ఎస్సీలు, ఎస్టీలు, యువత.. ఇలా అన్ని వర్గాలను మోసం చేసింది. గతంలో అవ్వాతాతలకు కేవలం రూ. 200 ఉన్న పెన్షన్ను కేసీఆర్ రూ. 2,000 చేశారు. కానీ కాంగ్రెస్ నేతలు తాము డిసెంబర్లో గెలిచిన మరుసటి నెల నుంచే రూ. 4,000 ఇస్తామని హామీ ఇచ్చారు. 27 నెలలు గడుస్తున్నా ఆ 4000 పెన్షన్ రాలేదు.

ఈనెల 26న ప్రవేశపెట్టే బడ్జెట్లో బీడీ కార్మికులు, వృద్ధులు, వితంతువులు, ఎయిడ్స్ బాధితులు, గీత మరియు చేనేత కార్మికులందరికీ తక్షణమే రూ. 4,000 పెన్షన్ ఇచ్చేలా నిధులు కేటాయించాలని ప్రభుత్వాన్ని, ముఖ్యంగా ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క గారిని డిమాండ్ చేస్తున్నాను. మహిళలందరికీ నెలకు రూ. 2,500 చొప్పున వారి బ్యాంకు ఖాతాల్లో వేస్తామని చెప్పి ఓట్లు వేయించుకున్నారు. ఇప్పటిదాకా ఒక్క మహిళకు కూడా ఆ డబ్బులు ఇవ్వలేదు. తక్షణమే ఈ బడ్జెట్లో మహిళలకు నెలకు రూ. 2500 ఇచ్చేలా నిధులు కేటాయించాలని అన్నారు.

గత బడ్జెట్లో అసెంబ్లీలో గొప్పగా స్పీచులు దంచి, బల్లలు చరిచి చెప్పిన పథకాలు ఏవీ అమలు కాలేదు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద ఇప్పటికీ కూలీలకు డబ్బులు అందలేదు, పంటల బీమా రాలేదు. యువత కోసం ప్రవేశపెడతామన్న రాజీవ్ యువ వికాసం అమలు కాలేదు. ఏ ఒక్క యువతీయువకుడికి ఒక్క రూపాయి కూడా సహాయం చేయలేదు. బడ్జెట్లో చెప్పిన మాటలకు కూడా విలువ లేకుండా చేశారు. కనీసం ఈ బడ్జెట్లోనైనా వాస్తవాల ఆధారంగా, వాస్తవికతకు దగ్గరగా రూపొందించాలి. రూ. 4000 పెన్షన్, మహిళలకు నెలకు రూ. 2500 ఇచ్చే హామీలను అమలు చేసేలా ఈ బడ్జెట్లో నిధులు పొందుపరచాలని బీఆర్ఎస్ పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నానని అన్నారు.